# కథ

సి.ఎన్.చంద్రశేఖర్

# పెద్దల మాట

"లతా బస్సు బయలుదేరుతోంది. సార్ అందర్నీ రమ్మంటున్నారు త్వరగా రా" అంటూ పిలిచింది ప్రేమ. లత లేచి బస్సును సమీపించింది. సుధీర్ బస్సులో కిటికీ దగ్గర కూర్చుని ఉన్నాడు. అతన్ని చూసి నవ్వింది లత. సుధీర్ ముఖం తిప్పుకున్నాడు. తనూ బస్సు ఎక్కి సీట్లో కూర్చోగానే బస్సు బయలుదేరింది.

సుధీర్, లత బిఎస్సీ చదువుతున్నారు. ఒకే వీధిలో ప్రక్క ప్రక్క బిల్డింగ్స్‌లో నివశిస్తున్నారు కాబట్టి అప్పుడప్పుడూ నోట్‌బుక్స్, రెఫరెన్స్ బుక్స్ ఒకరినించి ఒకరు తీసుకునేవారు. క్రమంగా పరిచయం పెరిగి సినిమాలు, రాజకీయాలు పెద్దలైన టాపిక్స్ గురించి కాలేజీలో, బస్సులో మాట్లాడుకునేవారు. కాలేజీవాళ్ళు ఏర్పాటుచేసిన బొటానికల్ టూర్‌కు ఇద్దరూ వచ్చారు.

గంటక్రితం నోట్స్ తయారుచేసుకుంటున్న లత దగ్గరికి వచ్చాడు సుధీర్.

''లతా, నీతో ఓ విషయం మాట్లాడాలి'' అన్నాడు.

''కూర్చో. ఏమిటా విషయం?''

''విన్నాక నువ్వు నాపై కోపగించుకోకూడదు''

''అలాగే చెప్పు''

''లతా. నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నువ్వు లేకుంటే బ్రతకలేను. నేనంటే నీకిష్టమేనా?''

''నా జవాబు విన్నాక నువ్వూ నాపై కోపగించుకోకూడదు''

''అలాగే''

''సుధీర్. మాది మధ్యతరగతి కుటుంబం. నాకోసం, నా చదువుకోసం మా అమ్మానాన్నలు ఎంతో కష్టపడుతున్నారు. వారిని సంతోషంగా ఉంచడమే నా కర్తవ్యం. నేను బాగా చదువుకుని మంచి స్థాయికి ఎదగాలంటే నా మనసంతా చదువు మీదే ఉండాలి. ఏ వయసులో జరగాల్సిన ముచ్చట ఆ వయసులోనే జరగాలంటారు. నా చదువయ్యాక పెళ్ళి వయసొచ్చాక అప్పుడు ప్రేమ గురించి ఆలోచిస్తాను. అంతవరకూ నో లవ్''

''పోనీ అప్పుడైనా నన్ను ప్రేమిస్తావా?''

''ఆ విషయం ఇప్పుడే ఎలా చెప్పగలను? ఓ స్నేహితురాలిలా ఉంటానని మాత్రం చెప్పగలను''

''నీ స్నేహంతోపాటు ప్రేమ కూడా కావాలి. నాకు అందముంది. చదువుకుంటున్నాను. నీపై ఎంతో ప్రేమ ఉంది. ఇంకేం కావాలి నీకు?''

''నాకేం అక్కర్లేదనే అంటున్నాను. ప్రేమా దోమా అంటే మా నాన్న నన్ను చంపేస్తారు. ఆ ఆలోచన నీ మనసునుంచి ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా తరిమెయ్యి. మనం మంచి స్నేహితులుగా ఉందాం''

సుధీర్ కోపంగా అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు.

హైదరాబాద్‌లో బస్సు దిగాక కూడా సుధీర్ లతతో మాట్లాడలేదు. ఆటో ఎక్కి వెళ్ళిపోయాడు. ఇద్దరూ ఒకే ఆటోలో వెళ్ళి ఉంటే ఒకరికి ఆటోఖర్చు ఆదా అయ్యేది కదా అనుకుంది లత. సుధీర్ ప్రవర్తనకు బాధ కూడా కలిగింది. 'మనుషులు ఎప్పుడూ తమ వైపు నుంచే ఆలోచిస్తారుగాని ఎదుటి మనిషి గురించి ఆలోచించరే' అనుకుంది.

★ ★ ★

సుధీర్ ఇంటికి రాగానే లోపలి నించి అరుపులు వినబడ్డాయి. ఎప్పటిలాగానే తండ్రి తల్లిని అరుస్తున్నాడు. ఆ గొడవ వినే ఓపిక లేక తమ్ముడిని పలకరించి తన గదిలోకి వెళ్ళి కూర్చున్నాడు. కళ్ళ ముందు లత రూపమే కదులుతూంది. ఆమె తన ప్రేమను తిరస్కరించడం సహించలేకపోతున్నాడు.

కొంతసేపటి తర్వాత వంటగదిలోకి వెళ్లాడు. తండ్రి అక్కడ లేడు. నళిని సుధీర్‌ని చూడగానే ''సుధీర్. ఎప్పుడొచ్చావు నువ్వు?'' అంది ఆశ్చర్యంగా.

''పావుగంటైంది. నాన్నగారు అరుస్తుంటే గదిలోకి వెళ్లిపోయాను. ఏమిటి గొడవ?''

''ఏవో ఆఫీసు గొడవలు. అక్కడి గొడవలు అక్కడే వదిలేసి రమ్మంటే వినరు. టిఫిన్ చేశాను ఇవ్వనా?''

''ఇవ్వు. నేను స్నానం చేసి వస్తాను'' అంటూ బాత్‌రూంలోకి వెళ్లాడు.

ఆరోజు రాత్రి తన గదిలోని కార్డ్‌లెస్ ఫోన్ నుంచి లతకు ఫోన్ చేశాడు సుధీర్. లత తల్లి రమామణి ఫోన్ తీసింది.

''హలో''

సుధీర్ ఫోన్ పెట్టేశాడు. 'హలో హలో' అని రెండుసార్లు అరిచి ఫోన్ పెట్టేసి వంటింట్లోకి వెళ్ళిపోయింది రమామణి.

మళ్ళీ ఫోన్ మ్రోగింది. ఈసారి లత రిసీవర్ తీసింది.

''హలో లతా. నేను సుధీర్‌ని''

''ఏమిటి?'' కంగారుగా అడిగింది.

''ఆ విషయం ఏంచేశావు?''

''ఏ విషయం?''

''వేషాలొద్దు. మన ప్రేమ విషయం ఏంచేశావు?''

''మన కాదు నీ ప్రేమ విషయం అను. ఇలా పదే పదే ప్రశ్నించి సతాయిస్తే ప్రేమ పుడుతుందనుకున్నావా?''

''ఎంత పొగరే నీకు? నీ అందం చూసేగా నీకీ అహంకారం?''

''అహంకారం నీది. మొన్నటివరకూ ఎలా మాట్లాడేవాడివి. ఈరోజు ఎలా మాట్లాడుతున్నావు? నీ సంస్కారం ఏపాటిదో అర్థమైంది నాకు. కనీసం స్నేహం చేయడానికి కూడా పనికిరావు నువ్వు. ఇకపై ఇలా ఫోన్లు చేసి నా సమయం వృధా చేయకు'' అంటూ ఫోన్ పెట్టేసింది.

''రాక్షసి'' కసిగా అంటూ తనూ ఫోన్ పెట్టేశాడు సుధీర్.

★ ★ ★

సుధీర్ తండ్రి రవీంద్ర ఉద్యోగం నుంచి సస్పెండయ్యాడు. అతను లంచం తీసుకుని కాంట్రాక్ట్‌కు ఇచ్చిన బ్రిడ్జి కూలి పదిమంది దాకా మరణించారు. రవీంద్ర తను సస్పెండ్ అయిన విషయం భార్యకు మాత్రం చెప్పాడు. పిల్లలకు తెలియనివ్వద్దని నళినికి చెప్పాడు. అయితే అతనికి స్నేహితుల నుంచి, బంధువుల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్ వల్ల, వారితో అతని సంభాషణ వల్ల పిల్లలిద్దరికీ విషయం అర్థమైంది.

ఓరోజు స్నేహితురాళ్లతో ఫస్ట్‌షో సినిమాకు వెళ్లింది లత. రాత్రి తొమ్మిదిన్నరకు సిటీబస్ దిగి ఇంటివైపు అడుగులు వేయసాగింది. గేటు తెరచుకుని లిఫ్ట్ దగ్గరికి వచ్చి స్విచ్ నొక్కింది. లిఫ్ట్ తలుపులు తెరచుకోగానే లోపల అడుగుపెట్టి అక్కడున్న వ్యక్తిని చూసి ఉలిక్కిపడింది. అతను సుధీర్.



సుధీర్ లిఫ్ట్ తలుపు మూసి అయిదో అంతస్తు స్విచ్ నొక్కాడు.

''సుధీర్. నేను వెళ్లాల్సింది సెకండ్ ఫ్లోర్‌కి'' అంది లత.

''తెలుసు. నువ్వు మన ప్రేమ విషయం తేల్చేంతవరకూ ఇలా పైకీ, క్రిందికీ తిరుగుతూనే ఉంటాం'' గ్రౌండ్ ఫ్లోర్ బటన్ నొక్కుతూ అన్నాడు.

''సుధీర్! నీకు పిచ్చి పట్టిందా? నేను గట్టిగా అరిచానంటే అందరూ వస్తారు. అప్పుడు నీ గతి ఏమవుతుందో ఆలోచించు''

''వచ్చినవాళ్లతో నువ్వే నన్ను మీ ఇంటికి ఆహ్వానించావని చెబుతాను. అప్పుడు నీ పరువు ఏమవుతుందో ఆలోచించు''

''సుధీర్.. నన్నెందుకలా చిత్రవధ చేస్తు ్నవు? ఒక్కసారిగా నన్ను చంపెయ్యకూడ ా?'' బాధగా అంది.

''చావడం కంటే ప్రేమించడం తేలిక కదూ. లతా ప్లీజ్ లవ్ మీ''

''ఐ హేట్ యూ. ఐ హేట్ యూ. హేట్ యూ''

''నేను బ్రతిమాలేకొద్దీ రెచ్చిపోతున్నా ్ు. నా బైక్‌లో ఏముందో తెలుసా. ఆసిడ్. ? ర లేబ్ నుంచి తెచ్చాను. ఏ ఀ దం చూసి నువ్వు మిడిసిపడుతున్నావో ఆ అం ం నీకు లేకుండా చేస్తాను''

అతని ముఖ క్రూరంగా మారడం చూసి భయపడిపోయింది ్త. ఇంతలో లిఫ్ట్ ఆగింది. గేటు లాగి ఒక్క గెంతులో బయటకు వెళ్ళి ''ఇంత క్రూరంగా ఆలోచిస్తున్నావంటే యు ఆర్ నాట్ నార్మల్. ఐ విల్ టాక్ విత్ యువర్ పేరెంట్స్'' అంది.

''ఆ పనిచేశావంటే నీకు పేరెంట్సే లేకుండా చేస్తాను'' అంటూ లిఫ్ట్ తలుపు మూసేశాడు.

ఇంటికొచ్చిన కూతురి ముఖంలో గాభరా, భయం చూసి కంగారుపడింది రమామణి.

''ఏమిటమ్మా ఏమైంది?'' అంది.

తల్లిని కౌగలించుకుని వెక్కివెక్కి ఏడవసాగింది లత.

''ఏమైంది తల్లీ?'' రమామణి కంగారు ఎక్కువైంది.

తన బాధ తల్లికి చెప్పి ఆమెకు ఆందోళన కలిగించడం ఎందుకని అనిపించింది లతకు. కుర్చీలో కూర్చుని కన్నీళ్ళు తుడుచుకుంటూ ''నాకు మొన్న జరిగిన టెస్ట్‌లో తక్కువ మార్కులు వచ్చాయని మా లెక్చరర్ థియేటర్‌లో కనబడి చెప్పారు'' అంది.

కూతురి మాటలు విన్న రమామణి తేలిగ్గా నిట్టూరుస్తూ..

''హమ్మయ్య. దీనికా ఇంత ఏడుపు? పోనీలే. అది క్లాసు టెస్టేగా. పబ్లిక్ పరీక్ష కాదుగా. అయినా

## నేహా వీక్‌నెస్

నిశ్శబ్దంగా ఉండే కెరీర్‌లో ఒ ‌సారి సంచలనం రేగుతుంది. అలాంటి ప ‌స్థితి నేహాది. 'దిల్' చిత్రంతో ఫేమ్‌లోకి వచ్చిన ‌హా ఇప్పుడు మంచి గ్లామరస్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుంది. తన తండ్రి, ఫ్రెండ్స్‌తో ఒ గా కలిసిపోతానని, వార్ని వదిలి ఉండలేన ‌చెబుతోంది నేహా. ఖాళీ సమయాల్లో ఇంగ్లీ ‌ సినిమాలు చూసే నేహాకి వెజిటేరియన్ ఫుడ్ అంటే ఇష్టంట. ప్రతి చిన్నదానికి ఎమో ‌న్ అవ్వడం తన వీక్‌నెస్ అని చెప్పే నేహా ‌హం అంటే ఇద్దరు వ్యక్తుల మధ్య ఉండే నమ్మ ‌మైన బంధం అంటోంది. అవకాశం వస్తే అన్నిరకాల పాత్రలు చేయడానికి తాను సిద్ధ ‌ే అంటున్న నేహా వాటికోసం ఎదురుచూస్తోంది.



ప్రతి ... విషయానికీ ఇలా బెంబేలు పడితే ఎలా? ...ంచేద్దువు పద. నాన్నగారు నీకోసమే ఎదురు...స్తున్నారు'' అంది.

లత ...డి వచ్చి ''రారా భోంచేద్దాం. ఆకలిగా ఉంది' ...ంటూ ఆమె చెయ్యి పట్టుకుని వంట గదిలోకి ...ుచుకుని వెళ్లాడు.

తల్లిదం...ుల అభిమానం చూస్తుంటే ఏడుపొచ్చింది ...కు. 'తనకేదైనా అయితే వీళ్ళు భరించగలరా? ...్లకేదైనా అయితే తను భరించగలదా. భగవా... ఎందుకు నాకీ పరీక్ష? అందంగా ఉండడ... తన తప్పా? మగవాడితో స్నేహంగా మాట్లాడ...ం కూడా తప్పా? ఎవరి జోలికీపోకుండా ...ం మానాన తాము బ్రతకడానికి కూడా వీలు లేద...' అనుకుని బాధపడింది.

★ ★ ★

కాలేజ...ుంచి ఇంటికొచ్చిన సుధీర్‌కు తండ్రి ఎవరితో... ఫోనులో మాట్లాడుతుండడం వినిపించింది.

''థాం...్యూ. రేపే చేరిపోతున్నాను. అదే ఆఫీసులో. ...త. రెండు లక్షలు ఖర్చయింది. ఆరు నెలలలో ...తిరిగి సంపాదించనూ. ఓకే...గుడ్‌నైట్'' ...టూ ఫోన్ పెట్టి కొడుకు వైపు చూసి ''సుధీర్...త్వరగా రెడీ అవు. మనం హోటల్‌కెళ్తున్నాం. ...ుకు పార్టీ ఇస్తున్నాను నేను'' అన్నాడు రవీంద్ర.

పార్టీ ...ందుకని అడగలేదు సుధీర్. లంచం తీసుకు...్నందుకు సస్పెండయిన తన తండ్రి మళ్లీ ...ంచం ఇచ్చి అదే ఉద్యోగం తెచ్చుకున్నాడని, ...ందువల్లే తమకు పార్టీ ఇస్తున్నాడని అర్థమై...ది అతనికి.

భా...ి, పిల్లల్ని స్టార్‌హోటల్‌కు తీసుకెళ్లాడు ...ంద్ర. అందరూ ఉల్లాసంగా మాట్లాడుకుం...్నా సుధీర్ మాత్రం వారి మాటల్లో పాలు...ుకోలేదు. తండ్రితో మానసికంగా ...తనం లేనందువల్ల, లత విషయంలో ...నసు చెదరి ఉన్నందువల్ల మౌనంగా కూర్చున్నాడు. ఇంతలో అతని దృష్టి దూరంగా నడచివస్తున్న లతపై పడింది. మొదట 'తనది భ్రమేమో, తన మనసంతా లతే నిండి ఉన్నందువల్ల ఆ అమ్మాయి లతలా కనబడుతుందేమో. లత లాంటి మధ్యతరగతి అమ్మాయి స్టార్ హోటల్‌కు రాదు' అనుకొన్నాడు. ఆ అమ్మాయి దగ్గరికొచ్చాక 'తనది భ్రమ కాదు. ఆ అమ్మాయి లతే' అనుకొన్నాడు.

లత సుధీర్‌ను చూడలేదు. ఆమె వెనకే వస్తున్న ఓ యువకుడితో మాట్లాడుతూ నడుస్తూంది. అతను పొడుగ్గా, అందంగా ఉన్నాడు. ఇద్దరూ ఆ వరుస చివర్లో ఉన్న టేబుల్ దగ్గర కూర్చున్నారు.

తల్లి పిలిస్తే బదులిచ్చి తమ్ముడితో మాట్లాడుతూ తల వెనక్కి త్రిప్పిచూశాడు. వాళ్ళిద్దరూ నవ్వుతూ మాట్లాడుకొంటున్నారు. గంట తర్వాత డిన్నర్ అయ్యాక తల్లిదండ్రుల వెనకే బయటకు నడుస్తూ లత వైపు చూశాడు. ఆ యువకుడు ఏదో చెప్తూంటే ఆమె ఆసక్తిగా ముందుకు వంగి వింటూంది.

'లతా! నువ్వు నేననుకొన్నంత అమాయకురాలివి కావు' అనుకొన్నాడు మనసులో.

ఆ రాత్రి యింటికొచ్చిన కూతురితో- ''ఏమిటే యింతాలస్యం? నాన్నగారు కంగారుపడుతున్నారు'' అంది రమామణి.

''జయంత్ అమెరికా కబుర్లు చెబుతూంటే సమయం తెలియలేదు. సారీ అమ్మా'' అంది లత.

''బర్త్‌డే పార్టీ చెల్లెలికిస్తే చాలా? చిన్నాన్న, పిన్నమ్మలకు లేదా? ఈసారి యింటికి రానీ. నేను పోట్లాడుతాను'' అంది రమామణి.

''ఇప్పుడలాగే అంటావు. వాడు వస్తున్నానని ఫోన్ చేస్తే వాడికిష్టమైనవన్నీ తయారుచేసి సిద్ధంగా ఉంచుతావు.''

''అవును. మగపిల్లలు లేని మాకు వాడంటే ఎంతో యిష్టం. వాడికీ మేమంటే ప్రాణం. అమెరికా వెళ్ళినా మమకారం వదల్లేదు వాడు.''

''నేను కాసేపు చదువుకొని పడుకొంటాను. గుడ్‌నైట్ అమ్మా'' అంది లత.

''గుడ్‌నైట్''

★ ★ ★

కాలేజి నుంచి యింటికొచ్చిన లతకు గేటు దగ్గర సుధీర్ కనిపించాడు. నిజానికి ఆ రోజు కొన్ని క్లాసులు కాన్సిల్ అవడం వల్ల త్వరగా యింటికొచ్చింది లత. అయితే సుధీర్ ఆ సమయంలో కూడా తన కోసమే కాచుకొన్నట్లు నిలబడి ఉండటం చూసిన లతకు అతను తననే వెంబడిస్తూ ఉన్నాడని అర్థమైంది. కొద్దిగా భయపడింది కూడా.

''హలో సుధీర్. కాలేజీకి వెళ్ళలేదా?'' ముఖంలో నవ్వు తెచ్చిపెట్టుకొంటూ అడిగింది.

''లేదు. నువ్వు కాలేజీ నుండి నేరుగా యింటికొస్తున్నావే?''

''ఇంకెక్కడికి వెళ్ళాలి?''

''నీ ప్రియుడితో హోటల్స్‌కి, సినిమాలకు వెళ్ళలేదా?''

''ప్రియుడెవరు?''

''నటించకే నంగనాచి. నాతో చదువు, భవిష్యత్తు అంటూ నంగనాచి కబుర్లు చెప్పి వాడెవడితోనో తిరుగుతావా? నాకు దక్కని నిన్ను మరెవ్వరికీ

.దక్కనివ్వను'' అంటూ జేబుల్ ంచి కత్తి బయ టకు తీశాడు.

''సుధీర్. ఆవేశపడకు. నేను చె ్రది విను..''

ఇంతలోనే కత్తి ఆమె కడు ులో దిగింది. ''అమ్మా'' అని బాధగా అరుసు

''సుధీర్ అతను మా పెదనాన్న కొడుకు. నాకు అన్నయ్య'' అంటూ పడిపోయిం ).

ఆమె చివరగా అన్న మాటలు ని సుధీర్ నిశ్చే ష్టుడై నిలబడిపోయాడు. తర్వాత ఆవేశంలో తను ఎంత పనిచేశాడో అర్థమయ్యాక ముంగా చుట్టూ చూశాడు. ఎవరూ కనిపించలేద అతనికి. వడివ డిగా నడుస్తూ వెళ్ళిపోయాడు ను అలాగే వది లేసి.

''అమ్మా..నాన్నా..హెల్ప్'' దీనంగా అర వడం అతని చెవులకు వినిపిస్తూనే ఉండింది.

★ ★ ★

కాలింగ్ బెల్ శబ్దం విని తలు తెరచిన నళిని కొడుకును చూసి ఆశ్చర్యపో యింది. అతని మొఖం భయం, కంగారుతో నిం ఉంది. లోపలికి వచ్చి తన గదివైపు వెళ్ళబోతు ్న కొడుకుతో, ''ఏమిట్రా, ఏమిటలా ఉన్నావు ఏం జరిగింది నాన్నా?'' అని అడిగింది.

వెంటనే అతను తన భయ న్ని కప్పిపుచ్చు కుంటూ ''ఏం లేదమ్మా. ప క్ష బాగా రాయ లేదు. అంతే'' అన్నాడు. అది ని ం కాదని ఆమెకు అనిపించింది.

''అది ఉండదు కారణం. ని ్నవరైనా ఏమన్నా అన్నారా? ఆ చెమటలేమిటి? చె ప్పరా నాకు భయ మేస్తూంది''

''చెప్పాగా ఏం లేదని. దారిల ఓ చోట జనం కొట్టుకొంటున్నారు. అది చు శాక మనసంతా ఏదోలా అయిపోయింది'' అం టూ గదివైపు నడి చాడు.

ఇంతలో నళిని దృష్టి అతని పాంటు .జేబుపై పడింది.

''సుధీర్ ఆగు. ఏమిటది క్తమా?'' అంది జేబువైపు చేయి చూపిస్తూ ంగారు. సుధీర్ కూడా కంగారుగా జేబువైపు మాసుకొన్నాడు. లతను కత్తితో పొడిచాక ఆ క ని మడచి అలాగే జేబులో పెట్టుకొన్నాడు. కాబ ్కే తెల్లని పాంటు జేబు వద్ద ఎర్రగా కనిపిస్తోంది.

''స్కెచ్ పెన్ లీకయింది. డ్రై ంగ్‌కు వేద్దాంలే'' అంటూ గదిలోకెళ్ళి తలు వేసుకొన్నాడు సుధీర్. నళినికి ఏం చేయాలో చలేదు. ఆమెలో ఏవేవో ఆలోచనలు, భయాల ''నా భయాలు నిజం కాకుండా చెయ్యి తండ్రీ' అని భగవంతుడ్ని వేడుకొంటూ, ఏ పనీ చేయ ుద్దికాక సోఫాలో కూర్చుని భర్త రాకకోసం ఎద రుచూడసాగింది. అయిదు గంటలకు పనిమనిషి వస్తే తప్పనిసరిగా లేచి పనిలో పడింది.

★ ★ ★

భర్త ాగానే కాఫీ యిచ్చి, అతను స్నానం పూర్తి చేశాక మధ్యాహ్నం సుధీర్ యింటికొచ్చాక తను చూసింది, అతనితో మాట్లాడింది చెప్పిం .

''వా చెప్పాడుగా స్కెచ్‌పెన్ లీక యిం ). నీవన్నీ అనుమానాలే''

''నా అనుమానం కాదు. నిజం. సుధీర్ యింటికి వచ్చిన సమయం లోనే ున ప్రక్క బిల్డింగ్‌లోని ఓ అమ్మా ుని ఎవడో కత్తితో పొడిచి పారిపో యాడట. ఆ అమ్మాయి హాస్పి ల్‌లో ఉంది''

రవీ ్ద్ర ఆమె వైపు భయంగా చూశ ు.

''నీ ఎరు చెప్పారు?'' అని అడి గాడు ొన్ని క్షణాల తర్వాత.

''మ ా పనిమనిషి చెప్పింది''

''ఇ ువంటి కొడుకును కన్నం దుకు ముందు మనం చావాలి. వాణ్ణి పిలు. అదే కత్తితో నిన్నూ, నన్నూ కూడ పొడిచేయమని చెప్తాను. పీడా వదిలి ోతుంది. పిలు వాణ్ణి'' కోపంగా అరిచా ు రవీంద్ర.

నళి అతనివైపే చూసిం ది ఓ క్షణం తర్వా ''మీ అర వడం తప్పు యిం ఏ చేలర ా?'' అని డి గింది

రవీ ్ర ఆశ్చ ర్యపో యాడు. ఆమె అతనితో అలా మాట్లా డటు అదే మొదటి సారి.

''నా ు గత కొద్ది ఏళ్ళు ా చూస్తున్నాను పిల్ల ్ళి. ఏదైనా ప్రాబ్ల ు అంటూ వస్తే యిష్ట మొచ్చినట్లు అర వడ తప్ప ఆ సమస్యకు పరిష్కారం ఏమిటి, ఏం చేస్తే ాగుంటుంది అని నా ాని, పిల్లలతోగాని

# అందమే ప్రధానం

అందాలపోటీల్లో ఒకసారి పాల్గొంటే బాలీవుడ్ అయినా టాలీవుడ్ అయినా వారికి రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలకడం సర్వసాధారణమైపోయింది. ఈ సంగతే మాజీ అందాల సుందరి ప్రియాంకా చోప్రాని అడిగితే 'అలాంటిదేం లేదు. సాధారణంగా అలాగే జరుగుతోంది. డబ్బు, ఖరీదైన జీవన విధానం కోసం ఏదో ఒక కెరీర్‌ని ఎంచుకోవాలి. అందాలపోటీల్లో పాల్గొన్న వారిపై ఉండే అభిప్రాయం దృష్ట్యా తప్పనిసరి పరిస్థితుల్లో సినిమాల్లోకి వచ్చి తమ సత్తా నిరూపించుకోవాల్సి వస్తోంది. సినిమాల్లో ఛాన్స్‌లు అందాన్ని బట్టే వస్తాయి. కొంతమంది డైరెక్టర్లు ఇంతకుముందు అందంగా ఉన్నా ఇప్పుడు ఎలా ఉన్నారో పరిశీలించి అవకాశాలిస్తున్నారు' అంటోంది.



## ఏకాగ్రత

ఏకాగ్రత ఉంటే ఏ రంగం లోనైనా విజయం సాధ్యమే. అందుకే ఏకాగ్రతని కోల్పోకూడదంటారు పెద్దలు. అందాల భామ షమితాషెట్టి ఇప్పుడు అలాంటి సిద్ధాంతాన్నే బాగా నమ్ముతోంది. 'నేనెప్పుడూ నా కెరీర్ గురించే ఆలోచిస్తాను. నా ప్రైవేట్ లైఫ్ గురించి జనం ఆరాతీయడం, కుతూహలం చూపడం నాకు నచ్చదు. మీడియా ఎప్పుడూ కొంతమందిని లక్ష్యంగా చేసుకుని ముందుకి పోతుంది. ఇప్పటివరకూ నన్ను పట్టించుకోని మీడియా ఇప్పుడు నాకు ఎవరితోనో సంబంధాలున్నాయని చెబుతోంది. రూమర్లు ఎంత త్వరగా వస్తాయో అంత త్వరగా మర్చిపోతాం. ఫర్దీన్‌ఖాన్‌కీ నాకు మధ్య ఏదో ఉందని అంటున్నారు. అది కూడా ఇలాంటిదే. కాబట్టి దాని గురించి పట్టించుకుంటూ నా కెరీర్‌ని పాడుచేసుకోదలుచుకోలేదు' అంటోంది షమితా.



చర్చించారా? అలా అరవడంతో సమస్యలు పరిష్కారం కావని మీకూ తెలుసు. అయినా అలా అరిచి వెళ్ళిపోతారు. బాధ్యత నుంచి తప్పించుకొంటారు. సమస్యను ఎదుర్కోవడం, పరిష్కరించడం నాకు తప్పనిసరి. అలా అరవడం వల్ల పిల్లలకు కూడా మీరు దూరం అవుతున్నారు. ముందు మీరు అరవడం మానండి''

''సరే అరవను. ఇప్పుడేం చేద్దామంటావు? పోలీసులకోసం ఎదురుచూస్తూ కూర్చుందామా లేక మనమే పోలీస్ స్టేషన్‌కెళ్ళి వాణ్ణి సరెండర్ చేద్దామా'' వెటకారంగా అన్నాడు రవీంద్ర.

''అవేమీ చేయనక్కర్లేదు. మీరు హాస్పిటల్‌కెళ్ళి ఆ అమ్మాయి ఎలా ఉందో చూసి రండి.''

''ఆ పని నేను చేయలేను. నన్ను చూస్తే యిటువంటి కొడుకును కన్నందుకు చంపేస్తారు వాళ్ళు''

''సరే రేపు ఉదయం నేను హాస్పిటల్‌కు వెళ్ళి చూసి వస్తాను. మీరు వీడిని బయటకు వెళ్ళకుండా చూసుకోండి. వాణ్ణి ఏమీ అనకండి. మళ్ళీ వాడు ఏదైనా అఘాయిత్యం చేసుకొంటే నేను తట్టుకోలేను''

దిగాలుగా మొఖం పెట్టుకొని కూర్చున్న భర్తను చూసి ''అన్నీ నేను చూసుకొంటాను. మీరు నిశ్చింతగా నిద్రపోండి'' అంది నవ్వుతూ.

భార్య ధైర్యాన్ని చూసి ఆశ్చర్యపోయాడు రవీంద్ర.

నళిని భర్తకు ధైర్యం చెప్పింది కానీ తాను మాత్రం రాత్రంతా నిద్రే పోలేదు. అలికిడి విని పిస్తే పోలీసులేమో అని భయపడసాగింది.

ఉదయం సుధీర్‌ను పిలిచి దగ్గర కూర్చోబెట్టుకొని మెల్లగా వివరాలు రాబట్టింది. అతనూ తను చేసిన పనికి భయపడుతున్నాడని అర్థమైంది ఆమెకు.

''సరే. నువ్వు ధైర్యంగా ఉండు. నేను హాస్పిటల్‌కు వెళ్ళి చూసి వస్తాను. మరీ లోతుగా దిగిందా కత్తి?''''మొదలు బలంగా పొడవాలనే అనుకొన్నాను. కానీ ఎందుకో మనసు రాలేదు. ఊరికే కొద్దిగా పొడిచాను. ఒక్కసారిగా రక్తం రావడం చూసి భయపడి వచ్చేశాను.''

''ఆ సమయంలో ఎవరూ లేరని చెప్పావు. నువ్వు వచ్చేశాక ఆమెను ఎవరూ చూడకుండా, సమయానికి ట్రీట్‌మెంట్ అందకుండా ఆ అమ్మాయి చనిపోయి ఉంటే?''

''నేను యింటికి వచ్చిన అయిదు నిమిషాలకు ఆ అమ్మాయిని హాస్పిటల్‌కు ఆటోలో తీసుకుపోవడం నా గది కిటికీలోంచి చూశాను. లేకుంటే నేనే వాళ్ళింటికి ఫోన్ చేసి చెప్పి ఉండేవాణ్ణి.''


కొడుకులో మానవత్వం ఎంతో కొంత ఉన్నందుకు సంతోషపడింది నళిని.

''సుధీర్! నువ్వు చేసింది మంచిపనేనని అనుకొంటున్నావా?''

''లేదమ్మా. నేను చేసింది తప్పే. ఇకపై అమ్మాయిల జోలికే పోను. బుద్ధిగా చదువుకొంటాను''

''నిజంగా అలా అని ప్రమాణం చెయ్యి''

''నీమీద ఒట్టమ్మా. ఇకపై నిన్ను కష్టపెట్టే పనులు చెయ్యను'' అతని మాటల్లో నిజాయితీ ధ్వనించింది.




పది గంటలకు హాస్పిటల్‌కు వెళ్ళింది నళిని. ఆమె భయపడినట్లు ఆమెను ఎవరూ గుర్తించలేదు. నిందించనూ లేదు. అక్కడ కూర్చొని ఉన్నవారి మాటల వల్ల ఆ అమ్మాయి తేరుకొంటున్నదని, ప్రమాదం లేదని, వారం రోజుల్లో యింటికి వస్తుందని తెలిసింది. వాళ్ళతో మాటలు కలిపి మరికొన్ని విషయాలు రాబట్టింది. ఆ అమ్మాయి తనను ఎవరు పొడిచారో తెలియదని, ఎవరో అపరిచితుడైన వ్యక్తి కత్తి చూపిస్తూ పర్సు అడిగాడని,

తను యివ్వనంటే పొడిచి పారిపోయాడని చెప్పింది. ఆమె తల్లిదండ్రులు, పోలీసులకు రిపోర్ట్ చేయలేదని, అదో తలనెప్పని, ''నిలబడి ఆపిల్ పండు కోస్తూండగా పొరబాటుగా కత్తి కడుపుకు తగిలిందని'' చెప్పి ఆమెను హాస్పిటల్‌లో చేర్పించారని తెలిసింది నళినికి.

తృప్తిగా నిట్టూర్చింది నళిని. ఆమె తెలుసుకున్న నాలుగు విషయాలూ ఆమెకు ఎంతో సంతోషం కలిగించాయి. ఒకటి-ఆ అమ్మాయి క్షేమంగా ఉండటం, రెండు-సుధీర్ గురించి ఎవరితో చెప్పక పోవడం, మూడు-పోలీసు కేసు కాకపోవడం, నాలుగు- సుధీర్‌లో పరివర్తన రావడం. భగవంతునికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెప్పుకొంది. ఆ అమ్మాయికి కూడా కృతజ్ఞతలు చెప్పుకొంది మనసులోనే. ఇంటికి రాగానే సంగతులన్నీ భర్తతో, సుధీర్‌తో చెప్పింది విడివిడిగా. లత బ్రతికిందని తెలియగానే సుధీర్ మొహంలో రిలీఫ్ కనబడింది.

''అలా ఒక మనిషిని చంపడానికి ఎంత ధైర్యం కావాలి? అంత ధైర్యం నీకెలా వచ్చిందిరా? మీ నాన్నకు తెలిస్తే నిన్ను చంపేస్తారని తెలియదా?''

''ఆయన వల్ల బ్రిడ్జికూలి పదిమంది పోయారు. నేను చంపబోయింది ఒకర్నేగా?''

''తప్పు. అలా మాట్లాడకు. బ్రిడ్జి కట్టింది ఆయన కాదు. పైగా ఆయనకు ఉద్యోగం మాత్రమే పోయి ఉండేది. నువ్వు జీవితాంతం జైల్లో కుర్చోవాల్సి వచ్చేది'' ''నాన్న తన పరువు కాపాడుకోవడం కోసం ఓ లక్ష రూపాయలు ఖర్చుపెట్టి నాపై కేసు లేకుండా చేస్తాడని నాకు తెలుసు''

కొడుకు మాటలకు తృళ్ళిపడింది నళిని. అతని ఆలోచనలకు బీజం ఎక్కడ్నుంచి వచ్చిందో ఆమెకు అర్థమైంది. ఆ రాత్రి భర్తతో సుధీర్ తనతో అన్న మాటలు చెప్పి ''దయచేసి మీరు లంచం తీసుకోవడం మానేయండి. మీ జీతం మనం బ్రతకడానికి సరిపోతుంది. అవసరం లేని దర్జాలు మనకొద్దు. కారు, ఏ.సి. అన్నీ అమ్మేద్దాం. మీరు ఎవరి కోసమైతే యింత సంపాదిస్తున్నారో వారి భవిష్యత్తు బాగుండాలంటే మనం ఆ సంపాదన వదులుకోవాలి. పిల్లలు మన తప్పుల్ని వేలెత్తి చూపే విధంగా మన ప్రవర్తన ఉండకూడదు'' అంది.

''నువ్వు చెప్పింది నిజం. లంచం తీసుకొని దాని వల్ల ఉద్యోగం ఎక్కడ ఊడుతుందో, ఎంత అవమానం పొందాలో అనే టెన్షన్‌తోనే యిన్నాళ్ళూ బ్రతికాను. ఆ టెన్షన్‌తో నిన్నూ, పిల్లల్ని తిట్టి యిల్లు నరకంగా మార్చాను. నాకీ సంపాదన వద్దు. భగవంతుడి దయవల్ల ఓ పెద్ద గండం తప్పింది మనకు ఈరోజు. ఇకపై మనం పిల్లల్ని ప్రేమగా చూసుకొందాం. వాళ్ళ బాగోగులు చూసుకొంటూ వాళ్ళకు దగ్గరవుదాం. వాళ్ళు లక్షలు సంపాదించకపోయినా ఫరవాలేదు. సమాజానికి చీడపురుగులు కాకుండా ఉన్నంతలో తృప్తిగా బ్రతికితే చాలు'' అన్నాడు రవీంద్ర.

★ ★ ★

వారం రోజుల తర్వాత లతను పరామర్శించడానికి ఆమె యింటికి వెళ్ళింది నళిని. ఎవరూ లేనప్పుడు లత రెండు చేతులూ పట్టుకొని-

''చిన్నదానివైనా చేయెత్తి మ్రొక్కాలి నీకు. మా సుధీర్‌ని పోలీసుల నుంచి, మమ్మల్ని అవమానం నుంచీ కాపాడావు'' అంది.

''సుధీర్ జీవితం నాశనం కాకూడదనే నేను అలా చెప్పాను. ఇప్పటికైనా అతను మారితే మనందరికీ మంచిది'' అంది లత. ''వాడు మారాడు. పశ్చాత్తాపపడుతున్నాడు కూడా. నిన్ను క్షమించమని అడగడానికి, నిన్ను చూడటానికి సాయంత్రం వస్తాడట. నువ్వు మానసికంగా, శారీరకంగా పడ్డ బాధ నేనర్థం చేసుకోగలను. మమ్మల్ని క్షమించమ్మా'' అంది నళిని కన్నీళ్ళతో.

''ఆంటీ! అలా అనకండి. రాసి పెట్టి ఉంది కనుక యిలా జరిగింది. మా నాన్నగారు అంటూంటారు 'టేక్ ద థింగ్స్ యాజ్ దె కమ్' అని. మీరూ అలాగే భావించండి. ఈరోజు సినిమాల్లో, టీవీ ఛానల్స్‌లో హింస ఎక్కువగా చూపిస్తున్నారు. అది పిల్లల్లో, యువకుల్లో హింసా ప్రవృత్తి, శాడిజంను పెంచుతున్నాయి. సినిమాల్ని, ఛానల్స్‌ని నియంత్రించే శక్తి తల్లిదండ్రులకు లేకపోయినా, పిల్లలకు ప్రేమ, దయ, కరుణ, నూరిపోసే బాధ్యత తల్లిదండ్రులదే. అందుకోసం తల్లిదండ్రులు పిల్లలకు దగ్గరవ్వాలి. ఇతర వ్యాపకాలు తగ్గించుకొని పిల్లల మానసిక పరిస్థితిని గమనించాలి. తల్లిదండ్రులు ప్రేమించే పిల్లలు యిలా హింసకు పాల్పడరు'' అంది లత.

నళిని లత చేతిని ఆప్యాయంగా నొక్కుతూ ''అవునమ్మా. మా తప్పు తెలుసుకొన్నాం. ఇక ఇలాంటి పొరబాట్లు మావల్ల జరుగవు'' అంది.

## 'కీర్తి'కాంక్ష

మారుతున్న పరిస్థితుల్లో కెరీర్‌ని నిర్మించుకోవడం కత్తిమీద సామే. పదహారణాల తెలుగు పడుచు కీర్తిరెడ్డిని ప్రత్యేకంగా పరిచయం చేయనక్కర్లేదు. 'చిన్నప్పటినుంచీ నేనో సినిమా హీరోయిన్ కావాలని ఉండేది. చాలా మందిలాగా నేనో పైలట్‌నో, డాక్టర్‌నో, లాయర్‌నో కావాలని ఉండేదికాదు. చిన్నప్పుడు ఎక్కువగా సినిమాలు చూసేదాన్ని. నా ఆకాంక్ష గురించి అమ్మకి చెబితే ఎలా ఉంటుందని ఆలోచించి ఒకరోజు అసలు సంగతి బయట పెట్టేశాను. అయితే నేననుకున్నట్టుగా అమ్మ నుంచి నాకు పూర్తి మద్దతు లభించింది. నా తల్లేనాకు గైడ్ అన్నీ. నా టాలెంట్ ఏమిటో నిరూపించుకుంటున్నాను..' ఇదండీ సోగకళ్ళ కీర్తిరెడ్డి అంతరంగం.

